**'50 సంవత్సరాల BWC: గ్లోబల్ సౌత్ కోసం బయోసెక్యూరిటీ బలోపేతం' పై అంతర్జాతీయ సమావేశం (డిసెంబర్ 01 - 02, 2025)**

డిసెంబర్ 01, 2025

'50 సంవత్సరాల BWC: గ్లోబల్ సౌత్ కోసం బయోసెక్యూరిటీ బలోపేతం' పై అంతర్జాతీయ సమావేశం ఈ రోజు ప్రారంభమైంది, జీవ ఆయుధాల ఒప్పందం (BWC) అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1-2 డిసెంబర్ 2025 నాడు న్యూఢిల్లీలో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడుతుంది. ప్రారంభ సెషన్ సమయంలో విదేశాంగ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ 80 కంటే ఎక్కువ దేశాల నుండి విచ్చేసిన శాస్త్రీయ నిపుణులు, పాలసీ రూపకర్తలు, దౌత్యవేత్తలు మరియు అంతర్జాతీయ మరియు ప్రాంతీయ సంస్థల ప్రతినిధులు అలాగే భారతీయ విద్యావేత్తలు మరియు పరిశ్రమకు చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

2. జీవ ఆయుధాల ఒప్పందం మరియు భారతదేశ అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం యొక్క పూర్తి మరియు సమర్థవంతమైన అమలు పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను విదేశీ వ్యవహారాల మంత్రి పునరుద్ఘాటించారు. BWC సందర్భంగా సైన్స్ మరియు టెక్నాలజీలోని వేగవంతమైన అభివృద్ధిల ద్వారా ఎదురయ్యే కొత్త సవాళ్ల పై  తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన కోరారు. అధిక-రిస్క్ గల ఏజెంట్ల గుర్తింపు, ద్వంద్వ-వినియోగ పరిశోధన యొక్క పర్యవేక్షణ, దేశీయ నివేదనలు, సంఘటన నిర్వహణ మరియు నిరంతర శిక్షణను కవర్ చేసే జాతీయ అమలు ఫ్రేమ్‌వర్క్ కొరకు భారతదేశ ప్రతిపాదనను ఆయన ప్రధానంగా పేర్కొన్నారు. భారతదేశం యొక్క వార్షిక నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల ఫెలోషిప్ మరియు UNSC రిజల్యూషన్ 1540 పై ITEC కింద సామర్థ్యం నిర్మాణ కార్యక్రమం, మరియు వ్యూహాత్మక వాణిజ్య నియంత్రణలు అనేవి  ప్రపంచ అణు వ్యాప్తి నిరోధక నిర్మాణం పట్ల మా పాత్రను మరింత స్పష్టంగా ప్రదర్శిస్తాయని అని ఆయన పేర్కొన్నారు.

3. తన ప్రధాన ప్రసంగంలో, డాక్టర్ సమీర్ వి. కామత్, ఛైర్మన్, DRDO మరియు కార్యదర్శి, DDR&D, భారతదేశం యొక్క "బయో-సెక్యూర్ భారత్" విజన్ కలిగి ఉందని వివరించారు  - ఇది ఆత్మనిర్భర్ భారత్ మరియు విజన్ 2047 కింద ఆరోగ్యం, బయో-డిఫెన్స్ మరియు బయో-ఎకానమీని ఏకీకృతం చేసే

ఒక ఫ్రేమ్‌వర్క్. గ్లోబల్ సౌత్‌తో భాగస్వామ్యాల ద్వారా "బయో-సెక్యూర్ వరల్డ్"ను సాధించడానికి ఇది ఒక ముందస్తు దశగా పరిగణించబడుతుంది అని ఆయన పేర్కొన్నారు. సమిష్టి స్థితిస్థాపకతను బలోపేతం చేసే విధంగా సాంకేతికతలు, శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణం పై సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని ఆయన పంచుకున్నారు.

4. భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు అయిన, ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, ఇంటిగ్రేటెడ్ నేషనల్ వన్ హెల్త్ మిషన్ పట్ల భారతదేశ ప్రాధాన్యత గురించి వివరించారు, ఇది బయోసెక్యూరిటీ, బయోసేఫ్టీ, పరిశీలనా, సామర్థ్య నిర్మాణం మరియు కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని ఒక సమగ్రమైన జాతీయ వేదికకు అనుసంధానం చేసే పర్యావరణ వ్యవస్థలను నిర్మిస్తూ, మానవ, పశువులు, వన్యప్రాణులు మరియు పర్యావరణ ఆరోగ్యాన్ని అనుసంధానించే పూర్తి ప్రభుత్వ మరియు పూర్తి సొసైటీ ఫ్రేమ్‌వర్క్ అని వివరించారు.

5. ఐక్యరాజ్యసమితి అండర్-సెక్రటరీ-జనరల్ మరియు నిరాయుధీకరణ వ్యవహారాల ఉన్నత ప్రతినిధి అయిన శ్రీమతి ఇజుమి నకమిత్సు తన వీడియో సందేశం ద్వారా, BWCకి దీర్ఘకాలిక మద్దతు అందించినందుకు మరియు కాన్ఫరెన్స్ నిర్వహించినందుకు భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న యాభై సంవత్సరాలలో మనకి ఎదురయ్యే భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా నిర్వహించడానికి BWC సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

6. ఈ రోజు కాన్ఫరెన్స్ ప్రారంభ సమయంలో, విదేశీ వ్యవహారాల మంత్రి బయో-సర్వేలెన్స్, బయోటెక్నాలజీ, డయాగ్నోస్టిక్స్, వైద్య శాస్త్రం మరియు వ్యాధి నిఘా మరియు సంబంధిత రంగాల కోసం డిజిటల్ టెక్నాలజీ అంశాలలో భారతదేశం యొక్క బలాలను ప్రదర్శించే ఎగ్జిబిషన్‌ను కూడా సందర్శించారు. ఈ ఎగ్జిబిషన్‌లో DRDE, CSIR, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, బయోటెక్నాలజీ-BIRAC విభాగం, ICMR మరియు పశుసంవర్ధన విభాగం మరియు వారి ప్రైవేట్ పరిశ్రమ భాగస్వాములతో సహా ప్రభుత్వ విభాగాలు/సంస్థల ద్వారా అభివృద్ధి చేయబడిన ఉత్పత్తులు మరియు పరిష్కారాల విజయాల గురించి ప్రదర్శించబడింది. ఈ ఎగ్జిబిషన్‌లో భాగమైన ICMR BSL3 ల్యాబ్ మరియు DAHD మొబైల్ వెటర్నరీ యూనిట్ అనేవి ప్రజా ఆరోగ్య సంసిద్ధత పట్ల భారతదేశం యొక్క

ఆవిష్కరణకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రపంచవ్యాప్త దేశాలకు మహమ్మారి విషయంలో సహాయాన్ని అందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన “వాక్సిన్ మైత్రి” కార్యక్రమం కూడా ప్రదర్శించబడింది.

7. వివిధ ప్రాంతీయ సందర్భాల నేపథ్యంలోని బయోసెక్యూరిటీ సవాళ్లను మరియు ఇప్పటికే ఉన్న పాలసీ మరియు సంస్థాగత ఫ్రేమ్‌వర్క్‌లలోని అంతరాలను ప్యానెల్ చర్చలు ప్రతిబింబిస్తాయి. ఈ సంక్లిష్టమైన బయోసెక్యూరిటీ మరియు బయోసేఫ్టీ సమస్యలను పరిష్కరించడంలో "వన్ హెల్త్" విధానం యొక్క ప్రాముఖ్యతను గురించి వారు చర్చిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ సహకారాన్ని మరింత మెరుగుపరచడానికి, మరి ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌తో బయోసెక్యూరిటీ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి గల అవకాశాల పై దృష్టి సారిస్తారు.

8. నిపుణులు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి సంక్షోభం యొక్క లైవ్ సిమ్యులేషన్ కార్యక్రమంలో కుడా పాల్గొంటారు.

న్యూఢిల్లీ

డిసెంబర్ 01, 2025